


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 02 ఏప్రిల్ 2023


## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

### రూరల్ సిఐ లింగప్ప



సంబేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోనే కొండావాండ్లపల్లి వద్దరూరల్ లింగప్ప సంబేపల్లి ఎస్సై ఎస్ఎండి షరీఫ్ తో కలిసి వాహనాల తనిఖీ ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు శనివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ వర్ధన్ రాజు ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు రూరల్ సీఐ లింగప్పమాట్లాడుతూ టు వీలర్ ఫోర్ వీలర్ డ్రైవింగ్ చేసే వాహనదారులు కచ్చితంగా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలి అన్నారు. ప్రయాణ సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు సీట్ బెల్ట్ ధరించకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు.

# వేణుగానాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి

## అలరించిన కోలాటాలు



వేణుగానాలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీరాముడు

ఒంటిమిట్ట, ఏప్రిల్1 ప్రభాతవార్త:

ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా రెండో రోజు శనివారం ఉదయ ం వేణుగానాలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీదుల్లో భక్తులకు ఆభయమిచ్చారు. ఉదయ ం 8 గంటలనుండి స్వామివారి ఊరేగింపు వైభవంగాజరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిసు ఒడగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నరు. ఉదయ ం 7గంటలనుండి12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పేరుగు, తేనె, చందనంతోస్వామి అమ్మవార్లకు అభిషేకం చేశారు. సాయంత్రం 5గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులుపాల్గోన్నారు.





### సంజీవని తెచ్చిన సంజీవరాయుడు

ఒంటిమిట్టలోని శ్రీ ఆంజనేయస్వామివారు సంజీవరాయుడుగా భక్తులకు దర్శనంఇస్తున్నారు. సంజీవరాయుని ఆలయ పురాణ ప్రాశ్తస్యం ఆలా వుంది. ఒంటిమిట్ట గుడిలో సీతలక్ష్మణులు ఇరువైపులా ఉండగా కోదండం ధరించి శ్రీరామచంద్రుడు దర్శనం ఇస్తారు. ఇది ఆరణ్య వాస కాలంనాటి దృశ్యం. ఆప్పటికి ఇంకా శ్రీరామచం ద్రుని దర్శనం హనుమంతునికి కాలేదు. ఈ కారణం చేతనే ఒంటిమిట్ట గుడిలో ఆంజనేయస్వామి లేడంటారు. రామాలయం ఆంటే భూమికి దిగిన వైకుంఠం ఆని రాముని బంటును కావున ఎదురుగా ఉండి సేవ చేసేకుంటానని, ఆంజనేయస్వామి చెప్పినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఆందుకే ఒంటిమిట్ట గుడికి ఎదురుగా సంజీవరాయుడుగా కొలువుదీరి ఉన్నడు. రామ రావణ యుద్ధంలో వానరులు మరణించినప్పుడు లక్ష్మణుడు మూర్తపోయినప్పుడు రెండు సార్లు హిమాలయ పర్వతాలు దాటి మహేంద్రగిరికి వెళ్ళి నాలుగు రకాల సంజీవని మూలికలను ఆంజనేయుడు తెచ్చినట్టు పురాణ కధనం. కావున ఇక్కడి స్వామివారికి సంజీవరాయుడని పేరు వచ్చింది. చెరువు కట్ట మీద కూడా ఆంజనేయస్వామి వారు కొలువై ఉన్నరు. నీటి వల్లగాని, వరిపోలాల్లో తిరుగుతున్నప్పుడు గానీ ప్రాణ భయం కలుగకుండా ఈ ఆంజనేయస్వామి కాపాడతారని భక్తుల నమ్మకం. ఇక్కడి స్వామి వారు శారీరక మానసిక రోగాలు పోగోడుతూ భక్తులను ఆనుగ్రహిస్తున్నారు.



## హంస వాహనంపై దర్శనం ఇచ్చిన జానకిరాముడు

### ఆకట్టుకున్న చిన్నారు కోలాటాలు

ఒంటిమిట్ట కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం రాత్రి హంసవాహనంపై సీతారామలక్ష్మణులు భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి 7గంటలనుంచి భజన బృందాలు కోలాటాల నడుమ పురవీదులో వాహనసేవ జరిగింది. పురవీదుల్లో వాహన పేవ కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కార్పురహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నరు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్ధం ఇదే. హంసలో పాలను నీళ్లను వేరుచేసే సామర్ధ్యం ఉంది. సోహం భావం కలిగిన భక్తులలో ఆహంభావం తొలిగించి దాసోహం ఆనే భావం కలిగించడానికే పరమహంసరూపారికి ప్రతీక ఆయిన హంస వాహనాన్ని స్వామివారు ఆదిరోహిస్తారు. గ్రామెత్స వంలోదారిపోదువునా చిన్నారు, మహిళలు, వృద్దులు కోలాటాలు నిర్వహించారు. ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేసబాబు, ఆదికారులు వెంకటేషయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులుపాల్గోన్నారు.



ఉంజల్‌సేవలో కోదండరాముడు, భక్తుల కోలాటాలు

### మహిళలు అన్ని రంగాల్లో

# అభివృద్ధి చెందాలన్నదే జగనన్న ఆకాంక్ష

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

మహిళాపక్షపాతి సీఎం జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి రూరల్ మండల మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ముఖ్య అతి ధిగా శ్రీకాం త్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎ ిడిఓ మల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటను జగనన్న మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్ ఆర్ ఆసరా మూడవ విడతలో రాయచోటి రూరల్ మం డలంలోని 422 సంఘాలకు రూ 3 14 కోట్లు జమ మవుతోందన్నారు.

**మెగా చెక్ అందచేత :**

రాయచోటి రూరల్ మండలంలోని 422 స్వయం సహాయక సంఘాలకు మూడవ విడత క్రింద వైఎస్ఆర్ ఆసరా క్రింద రూ 3.14 కోట్లు విలువ చేసే మెగా చెక్కును లబ్ధిదారులుకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అంద చేశారు. మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆదర్శంగా, పారదర్శకంగా జగనన్న పాలన సాగుతోం దన్నారు. జెడ్ పి టిసి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగు తోందన్నారు.ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లా డుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు. మండల బిసి నాయకులు పల్లపు రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. చెన్నముక్కపల్లె సర్పంచ్ మమత మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం నిరంతరం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో వచ్చిన జిల్లా కేంద్రం ఒక వరమన్నారు.కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలుతో మహిళలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభావతి, ఎంఎ ిటీసీలు బోరెడ్డి నారాయణ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, దివాన్, నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కు పాదం

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు



రాయచోటి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలో ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు జిల్లా వ్యాప్తంగా మార్చి నెలలో పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్డు ప్రమాదాలు, జూదం, కోడి, నియంత్రణకు, సారా, మద్యం, గంజాయి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మద్యం, నాటుసారా అక్రమ రవాణ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు రైడ్ చేసి, సంయుక్తంగా 219 రైడ్స్ నిర్వహించి 135 కేసులు నమోదు చేసి, 104 మంది ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 395 లీటర్ల నాటు సారా మరియు 12378 మద్యం పాకెట్స్ మరియు 17 వాహనాలను ను స్వాధీనం చేసుకొని 22035 లీటర్ల బెల్లం ఊటను నాశనం చేసి నట్లు చెప్పారు. జిల్లా లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు రైడ్ చేసి 41 కేసులు కట్టి 229 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.7,18,360ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. హెల్మెట్‌లు, సీటు బెల్టులు ధరించ`కుండా వాహనాలు నడిపిన వారిపైనా, వాహనాలను అతి వేగంగా నడిపిన వారిపైన, ఎం.వి.ఐ నిబంధనలను అతిక్రమించిన వారిపై 12025 కేసులను నమోదు చేసి, రూ. 22,96,705 లను ఈ-చలానగా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 169 కేసులు నమోదు చేయబడ్డాయి. దిశా యాప్ అక్టోబర్ నెలలో 1793 డౌన్లోడ్ చేసినారు జిల్లా వ్యాప్తంగా మహిళపై దాడులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై నిఘా ఏర్పాటు చేసి, ఆయా ప్రాంతాల్లో దిశా మొబైల్ వాహనాలతో గస్తీ ముమ్మరం చేశారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్పీ రూ. 3,00,000 విలువగల వివిధ పరికరాలను జిల్లా పోలీసు అధికారులకు అందజేశారు తంబళ్లపల్లి , రాజంపేట మరియు సంబేపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలో నమోదు కాబడిన రెండు హత్య కేసులలో 4 ముద్దయిలకు జీవిత కాలం జైలు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నిరుద్యోగ యువతను నిలువునా ముంచిన వైసిపి ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



గాలివీడు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీ ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగడ్బాలు పలికిన జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఆయన శనివారం మండలంలోని వెలిగాళ్లు పంచాయతీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆరు లక్షల మందికి నిరుద్యోగ యువతకు ప్రతి నెల 2000 నిరుద్యోగ భృతి ఇచ్చాడని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాపు కార్పొరేషన్ల ద్వారా యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పించారని కొనియాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతిని రద్దు చేయడంతో పాటు ఇంతవరకు డీఎస్సీను కూడా నిర్వహించలేదని తెలిపారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి (మిగతా IVవ పేజీలో)

# వివాహం చేసుకోమని ఒత్తిడి చేయడంతోనే పథకం ప్రకారమే హత్య

**- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు అరెస్ట్**

**- హత్య కేసును చేధించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



సిద్దవటం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

తనను వివాహం చేసుకోమని ఒత్తిడి చేయడంతోనే రాటాల జ్యోత్స్న(31) పథకం ప్రకారమే హత్య చేసినట్లు నిందితుడు వాకపల్లి సంతోష్‌కుమార్ అంగీకరించినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం హత్య కేసు వివరాలను ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు వెల్లడించారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. వాకపల్లి సంతోష్‌కుమార్ అనే అతనికి ఫేస్‌బుక్ ద్వారా రాటాల జ్యోత్స్న అను వివాహితను పరిచయం ఏర్పడిందన్నారు. పరిచయం ఏర్పడినప్పటి నుంచి వారు సోషల్ మీడియా ద్వారా చాటింగ్ చేసుకుంటూ అప్పుడప్పుడు ఫోన్ కాల్స్ మాట్లాడుకునేవారన్నారు. ఒకరినొకరు ప్రేమించుకునే వారని ఆమె అతన్ని పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ ఉండేదన్నారు. అందుకు అతను ఆమెను చంపడం మేలనుకున్నాడు. అతను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఆమెను కడపకు రప్పించి తన స్కూటీలో ఎక్కించుకొని తీసుకొని అతని ఇంటికి వెళ్లి తెల్లవారుజామున సుమారు 3 నుంచి 4 గంటల సమయంలో ఒక్కసారిగా నిద్రపోతున్న ఆమె మెడకు మంచానికి అల్లే నవార్ తాడును బలంగా ఆమె గొంతుకు బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపాడన్నారు. మృతురాలిని ఒక తెల్లని సూపర్ సంచిలో పెట్టి మరలా దానిపై దుప్పటితో కట్టుకొని తన స్కూటీలో తీసుకెళ్లి అతని ఇంటికి దగ్గరలో ఉన్న పాడుబడిన బావిలో పడేశారన్నారు. మార్చి 8వ తేదీన తన మేకోడలు రాటాల జ్యోత్స్న కనబడుట లేదని చంద్రమౌళి ఫిర్యాదు మేరకు సిద్దవటం పోలీసు స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా మార్చి 25వ తేదీ సిద్దవటం మండలంలోని చాముండేశ్వరీపేట సమీపంలోని సెయింట్ ఆంథోని స్కూలు పక్కన ఉన్న పాడుపడిన గిలకలబావిలో గుర్తు తెలియని ఆడ శవం ఉందని సమాచారం రావడంతో ఆమె బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు మృతురాలి మేనమామ శవాన్ని చూసి గుర్తుపట్టారన్నారు. దదీంతో మిస్సింగ్ కేసును మర్డర్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. పోలీసుల సమిష్టి కృషి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌రాజు, పోలీసులు పాల్గొన్నారు.

**జిల్లా ఎస్పీ ప్రశంసా..**

పోలీసుల సమిష్టి కృషి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని 24 గంటలు శ్రమించి అరెస్టు చేసి హత్య కేసు నమోదు చేయడంలో ప్రత్యేకంగా చొరవ చూపిన కడప సబ్ డివిజన్ అధికారి బి.వెంకట శివారెడ్డి, ఒంటిమిట్ట సీఐ ఆర్.పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్, పోలీసు కానిస్టేబుళ్లు, హోంగార్డులను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభినందించారు.

# హైవే రోడ్డుపై ఇబ్బందిగా మారిన స్పీడ్ బ్రేకర్లు

### ఇక్కట్లు పడుతున్న వాహనదారులు

### పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు



జాతీయ రహదారిపై ఇబ్బందికరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లు

బద్వేలు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

నేషనల్ హైవే పై స్పీడ్ బ్రేకర్లు ఉండకూదని నిబంధనలు ఉన్నప్పటికీ పెద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. బళ్ళారి-కృష్ణపట్నం హైవే రోడ్‌లో మడకలవారిపల్లె సుదర్శన ఆశ్రమం సమీపంలో స్పీడ్ బ్రేకర్లను చూస్తే రోడ్డుపైన గోడలు కట్టినట్లు కనపడుతాయి. నేషనల్ హైవే రోడ్డుపైన ఇంత పెద్ద స్పీడ్ బ్రేకర్లు ఒకటి కాదు, రెండు కాదు ఆరు స్పీడ్ బ్రేకర్లు పెద్ద ఎత్తున ఉండడంతో వాహనదారులు మండి పడుతున్నారు. వాహనాలు వెళ్ళాలంటేనే భయపడే పరిస్థితి. భారీ వాహనాలకైతే మరీ ఇక్కట్లుగా మారింది. అధిక లోడుతో వెళ్ళే పెద్ద వాహనాలు ఎక్కడ స్పీడ్ బ్రేకర్ల వల్ల కట్టలు తెగి అక్కడే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇక ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డు గుండా వెళ్ళాలంటేనే భయపడుతున్నారు. ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లు వేసి ఉండవచ్చేమో గానీ నేషనల్ హైవే పై ఇలాంటి స్పీడ్ బ్రేకర్లు వేయడం నిబంధనలకు విరుద్ధం. స్పీడ్ బ్రేకర్లకు ప్రత్యామ్నాయంగా హెచ్చరిక బోర్డులు గానీ, రోడ్డుపైన మార్కింగ్‌లు గానీ వేయాలి గానీ ఇంత పెద్ద స్పీడ్ బ్రేకర్లు వేయడం శోచనీయం. మామూలు కార్లు వెళ్ళాలన్నా డ్రైవర్లు భయపడుతున్నారు. చిన్న చిన్న వాహనాలు ఎక్కడ దెబ్బతింటాయో అని వాహనదారులు మండి పడుతున్నారు. అయినా నేషనల్ హైవే రోడ్డుపై ఈ స్థాయిలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నా నేషనల్ హైవే అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా? లేదా చూడలేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. గతంలో బద్వేలు నుండి కడపకు వెళ్ళాలంటే 30 స్పీడ్ బ్రేకర్లు పైగా ఉన్న నేపథ్యంలో కొందరు వ్యక్తులు కోర్టుకు వెళ్ళడంతో ఆగ్రహించిన కోర్టు స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని ఆదేశించడం జరిగింది. కేవలం బద్వేలు నుండి కడప వరకు నేషనల్ హైవే కాకపోయినా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించారు. అలాంటిది ఎన్‌హెచ్-67 రోడ్డు పైన ఇన్ని స్పీడ్ బ్రేకర్లు ఉండడం ఏమిటని వాహనదారులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి ఇబ్బందికరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను తొలగించి వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఆరోగ్య భద్రత

### కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేసిన ఏర్పాట్లు

కడప, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం జిల్లా అధి కార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లను సంసిద్ధం చేసింది. కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాల మేరకు.. అటు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, ఇటు జిల్లా అధికారులు సంయుక్తంగా అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నారు. అన్ని విభాగాలకు సంబందించిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో జిల్లా జేసీ సాయికాంత్ వర్మ ప్రత్యేక పర్యవేక్షణలో చురుకుగా సాగుతున్నాయి. మార్చి 30వ తేదీ శ్రీరామ నవమితో ప్రారంభం అయిన బ్రహ్మోత్సవాలు 9వ తేదీ శ్రీ పుష్ప యాగంతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 5వ తేదీన పున్నమి వెన్నెల్లో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణోత్సవ ఘట్టాన్ని నిర్వాహకులు అత్యంత ప్రాధాన్యతో కన్నుల పండుగగా చేపట్టడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో లక్షలాది భక్తులు, అభిమానులు హాజరు కానుండడంతో ఏ ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పక్కాగా అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిస్థాయిలో చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున ఈ క్రింది ప్రత్యేక చర్యలు చేపడుతు న్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.నాగరాజు తెలియ జేస్తున్నారు.

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి తరపున ప్రత్యేక వైద్య శిబిరములు**

శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే 10 రోజుల పాటు దేవస్థాన సమూహ ఆలయాల పరిధిలో.. (కోదండ రామస్వామి ప్రధాన ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు) మొత్తం తొమ్మిది ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోజుకు రెండు షిఫ్టులు వారీగా ఒక్కో వైద్య శిబిరంలో ఒక మెడికల్ ఆఫీసర్ తోపాటు ఒక సి.హెచ్.ఓ., ఎం.ఎల్.హెచ్.పి., పి.హెచ్ఎన్, ఎంపీహెచ్ఎన్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లకు విధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో బిపి, షుగర్ పేషంట్లకు అత్యవసర వైద్యం, మందులను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వారితో పాటు స్పెషలిస్టు వైద్యులను కూడా అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రత్యేకించి ఈ నెల 5వ తేదీన కళ్యాణోత్సవం రోజున.. వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బందికి రాత్రి షిఫ్టు డ్యూటీలను కుడా కేటాయించడం జరిగిందన్నారు. ఎవరికైనా అత్యవసర అనారోగ్య పరిస్థితులు ఎదురైతే.. తక్షణమే వారిని సమీప ఆసుపత్రులకు తరలించేందుకు 108 అంబులెన్సులను సిద్ధంగా ఉంచనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో ఉంచుకుని.. ప్రజలు వడదెబ్బకు ప్రతి ఒక్కరూ.. స్వీయ పరిశుభ్రత, ఆరోగ్య సూ త్రాలు పాటిస్తూ సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డా.కె. నాగరాజు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రమాదానికి గురైన కారు, ద్విచక్ర వాహనం, ప్రమాదంలో మృతిచెందిన నరసా రెడ్డి.

బద్వేలు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని శీలంవారిపల్లె వద్ద శనివారం ద్విచక్ర వాహనం, కారు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే... అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన నరసా రెడ్డి అనే వ్యక్తి ద్వి చక్ర వాహనంలో పోరుమామిళ్ళ వైపు వెళుతూ శీలంవారిపల్లె వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు రెడ్డిపల్లె గ్రామానికి చెందిన నరసా రెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృ తిచెందాడు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని వివరాలు సేకరించి విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

**మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమంటూ రాజంపేట ఎంపి, లోకసభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా అధ్యక్షతన జరిగిన మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఎంపి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళల అభ్యున్నతి కోసం ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు నాలుగేళ్లల్లో మూడు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా నగదును వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి పథకాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. జగనన్న పాదయాత్రలో చెప్పిన ప్రతి పథకాన్ని చెప్పిన తేదీల్లో అమలు చేయడం జరుగు తుందన్నారు. ముఖ్యమంత్రిని మహిళలు అందరూ ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైకాపా అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన పథకాలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కమీషన్ ప్రమీళ, కౌన్సిలర్లు, వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ ఎస్ఎ.కరీముల్లా, నాయకులు పాల్గొన్నారు. అనంతరం రూరల్ మండలంలోని మహిళలకు బైపాస్ రోడ్డులోని రామతులసి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఎంపి మిథున్ రెడ్డి వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డెమ్మ, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తంబళ్ళపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాగమల్‌రెడ్డి

**మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బత్తినేని నాగమల్‌రెడ్డి ఏకగ్రీవంగా శనివారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి.వెంకటరమణ, జనరల్ సెక్రటరీగా డి.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా బి.శంకర్ నాయక్ ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నాగమల్‌రెడ్డి గతంలో ఇన్‌చార్జ్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా 5ఏళ్ళు పని చేశారు. ఆయన ఎన్నికపై తోటి న్యాయ వాదులు అభినందించారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బెంగుళూరుకు చెందిన ట్యాప్ అకాడమి సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. హెచ్ఆర్ సుపియన్‌ఖాన్, షాహీద్ అఫ్రీద్‌లు నిర్వ హించిన ఇంటర్వ్యూల్లో కళాశాలకు చెందిన 13మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.4లక్షలు వేతనం ప్యాకేజి ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, టిపిఓ మనోజ్ కుమార్, ప్లేస్‌మెంటు కోఆర్డినేటర్ లోకేష్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

# మదనపల్లె ఆర్టీసి రీజియన్‌లో టాఫ్

## డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

**మదనపల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో మార్చి నెలకు సంబంధించి అభివృద్ధిలో రీజియన్ లోనే మొదటిస్థానం వచ్చినట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మార్చి నెలలో ఈపికే- 36.03, ఓఆర్-67 వచ్చి రీజియన్‌లో టాప్‌గా నిలిచిందన్నారు. కేఎంపిఎల్- 5.44 వచ్చి రీజియన్‌లో రెండవ స్థానం వచ్చిందన్నారు. అభివృద్ధికి సహకరిం చిన సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు. మే నెలలో తిరుమన్నామలైకు విరివిగా బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండకు ప్రతి సోమవారం మదనపల్లె నుంచి ఉదయం 5.30గంటలకు బస్సు బయలు దేరుతుందన్నారు. 10వ తరగతి పరీక్షలు ఉన్నందున అన్ని బస్సులు సమయపాలనతో నడపడం జరుగుతుందన్నారు.

# ఏపి అవినీతి రహిత పాలన పవన్‌కే సాధ్యం

## జనసేన పార్టీ నాయకుల డాక్టర్ మైపోర్స్ మహేష్

**మదనపల్లెక్రైం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ అవినీతి రహిత పాలన అందించాలంటే పవన్‌కళ్యాణ్‌కే సాధ్యమంటూ, వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాస్‌రెడ్డిని తప్పించేందుకే ముఖ్యమంత్రి జగన్ డిల్లీ పర్యటనలు అంటూ చక్కర్లు కొడుతున్నట్లు జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మైపోర్స్ మహేష్ అన్నారు. పట్టణంలోని గొల్లపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మైపోర్స్ మహేష్ మాట్లాడుతూ పిఎం మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలతో కలుస్తూ కేసులకు సంబంధించి రిలీఫ్ అవుతున్నారని తెలిపారు. సిఎం తన సొంతపనులపై ఢిల్లీ తిరుగుతున్నారని ప్రజల శ్రేయస్సుకోసం, రాష్ట్ర అభివృద్ధికోసం పర్యటనలు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో పవన్‌కళ్యాన్ ఒక్కరే ముందు ఉన్నాడని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎదురించారని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో పవన్‌కళ్యాన్‌ను గెలిపించి సిఎంగా కూర్చోపెడుతామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు మల్లిక, శోభ, రూప, సునీత, జనసేన పార్టీ నాయకులు శ్రీనాథ్, గంగాదర్, లక్ష్మీపతి, సోను, నాగేంద్ర, హర్షం, దేవా పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే షాజహాన్

**రామసముద్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త**



మండలంలోని నడింపల్లి గ్రామ పంచాయితీ జంగాలపల్లె గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని స్వామి దర్శనం చేసుకొన్నారు. వర్షాలు బాగాపడాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. షాజహాన్‌బాషా వెంట మండల టిడిపి నాయకులు ప్రదీప్‌గౌడు, జంగాలపల్లె వెంకటేష్, పాలుశీన, మంజునాథ్‌రెడ్డి, మల్లవారిపల్లె కిట్ట, సుందరం పాల్గొన్నారు.

# సత్యకుమార్ వాహనంపై రాళ్లదాడి అమానుషం

**ఖాజీపేట ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



అమరావతిలోని మందడం లో అమరావతిని రాజధానిగా కొనసాగించాలని అక్కడి రైతులు దాదాపు 1200 రోజులుగా దీక్ష చేస్తున్న రైతులకు మద్దతుగా బిజెపి ఉంటుందని తెలిపి నందుకు సత్యకుమార్ గారి మీద దాడి చేయడం దారుణం అని అన్నారు ఖాజీపేటలో ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమవేశంలో మాట్లాడుతూ అసలు ఈ రాష్టం లో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు ఇలాంటివి భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# పెరిగిన ఉష్ణోగ్రతలు

## ప్రజలకు సేదదీరుస్తున్న చల్లని పానియాలు

**రామసముద్రం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



ఈ ఏడాది మార్చినెల వచ్చీరాగానే ప్రజలకు వేసవితాపం మొదలైంది...ఎండలు మండుతున్నాయి. ప్రజలు ఎండతాపం తీర్చుకునేందుకు చల్లని పానియాలపై దృష్టి సారించారు. శీతల పానియాలైన కొబ్బరిబొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్‌లకు గిరాకీ పెరిగింది. కూల్‌డ్రింక్స్ అమ్మే షాపులు కూడా కాస్త రద్దీగా కనపడుతోంది. ఇదే అదునుగా భావించిన దుకాణదారులు ఒకేసారి ధరలు పెంచేశారు. కొబ్బరి బొండాలు తోపుడుబండ్లపై అమ్ముతుంటారు. స్థానిక పిహెచ్‌సి వద్ద బండ్లపై కొబ్బరి బొండాలు లభిస్తాయి. అయితే ఒకొక్క కొబ్బరి బొండం ధర రూ.30నుంచి 35రుపాయల మేరా అమ్ముతున్నారు. దుకాణదారులు కూల్‌డ్రింక్స్ ధరలు గత నెలలో కంటే ఈనెలలో అధిక రేట్లు పెంచుదల చేశారు. పుచ్చకాయలు గత ఏడాది కిలో రూ.10చొప్పున అమ్మకాలు జరిపితే ఈ ఏడాది కిలో రూ.20లు పులకుతోంది. ఈ లెక్కన ఒకొక్క పుచ్చకాయ పెద్దవి రూ.90నుంచి 100ల మేరా వెచ్చించాల్సి వస్తోంది. అయినప్పటికీ పుచ్చకాయలపై ఇష్టంతో ప్రజలు చల్లదనాన్ని కొరుకొంటు ఎగబడి తింటున్నారు. పుచ్చకాయ ముక్క ఒకొక్కటి రూ.15లు చొప్పున అమ్ముతున్నారు. ఇదిలా ఉంటే సాయంత్రం సమయానికి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో చల్లదనంతో ప్రజలు కొంత సేదతీరుతున్నారు. ఏదైనప్పటికి ప్రజలు అవసరాలను గుర్తించిన కూల్‌డ్రింక్స్ యజమానులు అధిక ధరలకు అమ్మి ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారు. ప్రజలకు ఎండతాపం తీర్చుకోవాలంటే కొబ్బరిబొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్స్, లస్సీలు, నన్నారీలు వాడక తప్పడం లేదు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమమే ధ్యేయం

## ఎంపి మిథున్‌రెడ్డి

**కురబలకోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**



ముస్లిం మైనార్టీల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కురబలకోట మండలం అంగళ్ళులోని జామియా మసీదు వద్ద తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డితో కలసి ముస్లిం మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ముస్లిం మైనార్టీలు ఖబరస్థాన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించగా అంగళ్ళు ఖబరస్థాన్‌కు రూ.10లక్షలు, మొలకావారిపల్లె ఖబరస్థాన్ కు రూ.2 లక్షలు ఎంపి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మైనార్టీ ల సంక్షేమ అభివృద్ధి కోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. మైనార్టీల సమస్యలను తమ దృష్టికి తేస్తే పరిష్క రిస్తానని వారికిఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం మతపెద్దలతో మైనార్టీలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంగళ్ళు శివార్లలో ఎమ్మెల్యే, ఎంపిలకు వైకాపా నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరాసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డి, మైనార్టీ నాయకులు వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫజురుల్లా, కన్వీనర్లు జాకీర్ హుస్సేన్, అమాన్, ముతవల్లి కుళ్లాయప్ప, మహమ్మద్, మహమ్మద్ ముస్తాఫా పాల్గొన్నారు.

# మహిళా కేంద్ర కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**

కడప కేంద్ర కారాగారంలోని మహిళా ఖైదీలకు శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వ్యాధులతో ఉన్న ఖైదీలతో మాట్లాడడం జరిగింది. వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మందులను వాడాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 30 మంది మహిళా ఖైదీలకు ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణకు ఇనాగరేషన్‌ను కవిత జడ్జి ప్రారంభించారు. ఇలాంటి శిక్షణలు నేర్చుకోవడం వల్ల జీవనోపాధి కలుగుతుంది. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగార డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ ప్రీజన్ జవహర్ బాబు, ఉమెన్ కేంద్ర కారాగార డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ ప్రీజన్ కృష్ణవేణి, వైద్యాధికారులు, పారా లీగల్ వాలంటరీ సురేష్ సహాయం, దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఓబుల్‌రాజు, ఖైదీలు పాల్గొన్నారు.

# బీఈడీ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

## – పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



వైవీయూ పరిధిలోని బీఈడీ కళాశాల అక్రమాలపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. కడప నగ రంలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో పీఎస్‌యూ 68వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ యోగి వేమన యూనివర్శిటీ పరిధిలో 30 డిగ్రీ కళాశాలల్లో ఒక్కొక్క కాలేజీలో 200 అడ్మిషన్లు చొప్పున 2 సంవత్సరాల విద్యార్థులు ఆరువేల మంది చదువుతున్నారని వారు తెలిపారు. ఈ కళాశాలలో చేరిన విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా విద్యార్థుల వద్ద నుంచి వేల రూపాయల ఫీజుల రూపంలో దండుకుంటూ ఉన్న యూనివర్శిటీ అధికా రులు చూస్తూ ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన చోట కళాశాలలో నిర్వహించకుండా ఉన్న కళాశాలలకు వైవీయూ అధికారులు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. కళాశాలలకు రెన్యు వల్ అనుమతి మంజూరు విషయంలో యూనివర్శిటీ సీడీసీ అధికారులు అవి నీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఈ కళాశాలపై ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ చొరవ చూపి వైవీయూ సీడీసీ డిపార్ట్ మెంట్‌ను ప్రక్షాళన చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బీఈడీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజులు, హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపై దశల వారీ పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు గోపి, ఆర్‌వైఎఫ్ నాయకులు నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ రహంతుల్లాఖాన్

**వేంపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**



వేంపల్లె ఎంపీటీసీ సభ్యుడు రహంతుల్లాఖాన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. చింతలమడుగుపల్లె, వైఎస్ మదీనాపురం, పక్కీరుపల్లె గ్రామాలకు చెందిన ప్రజలు సచివాలయానికి అవసర నిమిత్తమై వస్తుంటారని, ఎండల తీవ్రత దృష్ట్యా ఎంపీటీసీ రహంతుల్లాఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభింఆరు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కొండయ్య, ఎంపీటీసీ రహంతుల్లాఖాన్, కోఆప్షన్ సభ్యుడు హుసేనయ్య, సచివాలయ కన్వీనరు యూసుబ్, వార్డు మెంబరు బాలరాజు, గుజిరి దర్బార్, మాజీ వార్డు మెంబరు ఖదీరుల్లా పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రజలు విసిగిపోయారని గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు శనివారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. దౌర్జన్యం దోపిడీలు తప్ప వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి చేసే పరిస్థితుల్లో లేదన్నారు ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చేయించిందని రాష్ట్రాన్ని సంక్షోభంలోకి వెళుతున్న వైనం ఉన్నా మన్నారు సంక్షేమం పేరుతో కొంతమందికే పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు ప్రభుత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, వార్డు ఇన్చార్జి ఫిట్టర్ రఫీ, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి అలీ బేగ్, రాష్ట్ర బీసీ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ తెలుగు యువత ఎమ్మనూరు ఆంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులపై దాడులు అమానుషం

## ప్రొద్దుటూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు ఏప్రిల్1, ప్రభాతవార్త**



బిజెపి జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్ ఇతర బిజెపి నాయకులపై వైసిపి నాయకుల భౌతిక దాడులు చేయడం అమానుషమని ఇది ప్రజా స్వామ్యానికి కలంకమని వెంటనే దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బిజెపి నాయకుల పై వైసీపీ నాయకుల భౌతిక దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం స్థానిక బిజెపి కార్యాలయం నుండి పుట్టపర్తి సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం స్థానిక తాసిల్దార్ నజీర్ అహ్మద్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఎంపీ నందిగం సురేష్ అనుచరులు బిజెపి నాయకులపై దాడులు చేయడం కారు అద్దాలు ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చీకటి రోజు గా ఆయన అభివర్ణించారు ఇలాంటి దాడులను నిరసిస్తూ రానున్న కాలంలో వైసిపి నాయకులు గాని కార్యకర్తలు గాని మరో సారి ఇలాంటి హేయమైన చర్యలు పాల్పడకూడదని హెచ్చరించారు ఇప్పటికే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ప్రజల జీవితాలను నాశనం చేశారని కనీసం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. భవిష్యత్తులో బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. ఈ ర్యాలీలో బిజెపి పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం బిజెపి నాయకులు నరేష్ శరత్ బాబు పాల్గొన్నారు.

# నేస్తం అభయహస్తం ఆధ్వర్యంలో అన్నదానం

**మైదుకూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



నేస్తం - అభయహస్తం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు పంచి పెట్టడం జరిగింది. ప్రొద్దుటూరులోని అమ్మానాన్న మదర్ తెరిసా షబ్బీర్ వృద్ధాశ్రమంలో సంస్థ సంఘ సభ్యులు కె ప్రవీణ్ భార్య స్వర్ణ, కూతురు మన్విత పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పెద్దల ఆశీర్వాదం పొందారు. అనంతరం సుమారు 50 మందికి అన్నదాన కార్య క్రమం చేయడం జరిగింది. కార్యక్రమానికి నేస్తం- అభయ హస్తం ఫౌండే షన్ అధ్యక్షులు వి.శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్ వి. రామాదేవి, సెక్రటరీ జి. రఘురామి రెడ్డి, కోశాధికారి మరెన్న, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై శ్రీమహలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి

**కమలాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



కమలాపురం మండలం, శ్రీరామపురం పుణ్యక్షేత్రంలో కామద ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం భూమండలంలో ఎక్కడా లేని విధంగా హరిహరాదులు ఇద్దరూ ఒకే వేదికపై నిత్య కళ్యాణం జరుపుకుంటున్న శ్రీరామపురం మహా పుణ్యక్షేత్రంలో శుక్ల ఏకాదశి, శనివారం నాడు ఉత్తర ద్వార ప్రవేశం చేసి శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి వారిని శ్రీవల్లీ దేవసేన దికంద్ర సుబ్రమణ్య స్వామి వారిని శ్రీ సంజీవిని మౌలిక సహిత వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకుంటే భక్తులకు మహాభాగ్యం కలుగుతుంది. ప్రతి శుక్ల ఏకాదశి సాయంత్రం గరుడ వాహనంపై శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణస్వామి వారిని మాడ వీధుల్లో ఉత్సవం నిర్వహించడం ఇక్కడ ప్రత్యేక విశేషం.

# అంబేద్కర్ విగ్రహానికి వెలుగులు నింపాలి

**కడప వైవీయూ ఏప్రిల్ 1, ప్రభాతవార్త**



అనేక మంది జీవితాలలో వెలుగు నింపిన డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహాముకు యోగివేమన విశ్వవిద్యాలయంలో వున్న విగ్రహముకు ఎటువంటి వెలుగు లేకపోవడం, విశ్వవిద్యా లయం లోనే ఇలాంటి సంగటన జరగడం బాధకరము, పక్కనే ఉన్నటువంటి విగ్ర హాన్ని రంగులతో నింపి, హంగులతో అలంకరించి వెలుగు నింపారు. కానీ పక్కనే ఉన్నటువంటి అంబేద్కర్ విగ్ర హానికి వివక్ష చూపడం సరికాదని బహు జన సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అ0దెల బాల ఓబయ్య, రాష్ట్ర మహిళ అధ్యక్షులు బి. విజయ రాణి, జిల్లా అధ్యక్షుడు కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రాంగణ ఎంపికలో ముగ్గురు ఎంపిక

**పీలేరు,ఏప్రిల్ 1 ప్రభాతవార్తః**



పట్టణం సమీపంలోని ఎంజేఆర్ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ టాప్ ఆకాడమి ఆధ్వర్యంలో సుఫియాన్ ఖాన్, హెచ్ఆర్ పర్యవక్షేణలో 125 మంది విద్యార్తులు హాజరు కాగా రాత పరీక్షలో 27 మంది అర్హత సాధించగా గ్రూపు డిస్కషన్ హెచ్ఆర్ ఇంటర్వ్యూలో 3 మంది ఉద్యోగాలకు ఎంపికైయ్యారన్నారు. ఉద్యోగులకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ ఎంపి అవినాష్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్లేసేమెంటు ఇన్‌చార్జి రెడ్డికౌషియ్, సత్యరాజ్ పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**పీలేరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్తః**

మండలంలోని సెంటర్లలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తైయ్యాయని ఎంఈఓ తెలిపారు. ఈనెల 3వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని మండలంలోని పకడ్బందీగా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్తులు కోసం మౌళికవసతులు పూర్త య్యాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆర్టీసీ వారు విద్యార్థి హాల్‌టిక్కెట్ చూపినచో వారిని ఉచితంగా తీసుకెళ్లారని తెలిపారు. విద్యార్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నడుపుతామన్నారు.

# మహిళలకు యోగా శిక్షణా తరగతులు

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

పట్టణంలోని గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల ఐదో తేదీ నుంచి ఉదయం 6 గంటలకు మహిళలకు యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్కృతి, స్వస్థ, వివేకానంద యోగా కేంద్రాల ప్రతినిధులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి, తిరుపాలయ్యలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రముఖ యోగా గురువులు మనోహర్, మునిశేఖర్ గురుజీల ఆధ్వర్యంలో జరగనుందని ఆసక్తి గల మహిళలు స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో లేదా 6303075913 అనే ఫోన్ నంబరుకు సంప్రదించాల్సిందిగా వారు కోరారు. దీనితోపాటు సాయంత్రం ఐదు గంటలకు యోగ చికిత్సా కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అపరిష్కృత వ్యాధిగ్రస్తులకు చికిత్స కూడా చేయనున్నట్లు వారు వెల్లడించారు. కావున పట్టణంలోని మహిళలు, వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకర, ఆనందకర జీవితాన్ని గడిపేందుకు యోగ శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా నిర్వాహకులు రవిశంకర్ రెడ్డి కోరారు.

# పరీక్షా కేంద్రానికి ఉచిత ఆటో సర్వీస్

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆటో ద్వారా వరుసగా రెండో సంవత్సరం కూడా ఈనెల 3 వ తేదీ నుండి 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అందరికీ కూడా తమ సంస్థ ద్వారా సహాయం చేయాలని మంచి ఆలోచనతో పరీక్షకు వెళుతున్న విద్యార్థులందరికీ కూడా ఆటో ద్వారా ఉచిత రవాణా సర్వీస్ చేయబడునని ప్రతి రోజు రామేశ్వరం గుడి దగ్గర నుండి ఉదయం 8:30 గంటలకు స్టార్ట్ అయ్యి గాంధీ రోడ్డు మీదుగా టీబీ రోడ్డు, కొరపాటి రోడ్డు, శివాలయం సర్కిల్, మైదుకూరు రోడ్ లోని కొశెట్టి స్కూల్ ఎగ్జామ్ సెంటర్ దగ్గర ఆపబడును ప్రతి విద్యార్థి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ఫౌండర్ పశుపుల సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్ట్ ఆటోలో ప్రయాణించిన ప్రతి విద్యార్థికి పెన్ను ఉచితంగా ఇస్తున్నట్టు తెలిపారు.

# నిరుద్యోగులను నట్టేట ముంచిన ప్రభుత్వం

## – తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఎటువంటి ఉద్యోగ ప్రకటనా, జాబ్‌క్యాలెండర్ విడుదల చేయక ఉద్యోగులను నట్టేట ముంచారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాస రెడ్డి అన్నారు. టీడీపీ హయాంలో రెండు సార్లు డీఎస్సీ నిర్వహించి 1వేల ఉద్యోగలిచ్చామని గుర్తు చేశారు. కమీషన్ల కక్కుర్తితో నాలుగేళ్లగా 17లక్షల కోట్లు పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ప్రతి నెల 6లక్షల మంది నిరుద్యోగ యువతకు 2 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తే జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేశారన్నారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. తెదేపా ప్రభుత్వం వస్తే పరిశ్రమలు వస్తా యన్నారు. నిరుద్యోగులకు అన్ని విధాలుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఉరుసు కరపత్రాలు ఆవిష్కరించిన దర్గా కమిటీ

**కమలాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



కమలాపురం పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాదిరి, శ్రీహజరత్ దస్తగీర్ షా ఖాదరీ, శ్రీహజరత్ మౌలానా మౌల్వీ ఖాదర్ మొహియుద్దీన్ షా ఖాదరీ, శ్రీ హజరత్ జహీరుద్దీన్ షా ఖాదరీ ఖుద్దస సిర్రహుం వార్ల ఉరుసు ఆహ్వాన పత్రిక కరపత్రాలను దర్గా ముతవల్లి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన గ్రామ పెద్దలు, కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం సోదరులు ఐకమత్యంగా జరుపుకునే 103వ ఉరుసు ఉత్సవాలు నాలుగు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే ఉరుసు ఉత్సవాలు ఏప్రిల్ 8వ తేదీతో ముగియనున్నాయి. 5వ తేదీ బుధవారం నషాన్, 6వ తేదీ గంధం, 7న ఉరుసు, 8న తహలీల్ జరగనున్నాయి. ఈ సందర్భంగా నిరంతరా యంగా అన్నదాన కార్యక్రమం నిర్వహణకు నిర్వాహకులు తగిన పూర్తి ఏర్పాట్లు చేశారు. కరపత్రాలు ఆవిష్కరణలో పాల్గొన్న పీఠాధిపతి సోదరుడు షేక్ ఇస్మాయిల్ సాహెబ్, రాష్ట్ర ఉద్యాన వనశాఖ ఛైర్మన్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుల్లారెడ్డి, స్టేట్ డైరెక్టర్ రజనీకాంత్‌రెడ్డి, వైస్ ఛైర్మన్లు మహ్మద్ సాదిక్, శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ జావేద్, ఇర్ఫాన్ బాషా, ఖాద్రి, నారపరెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుల నిర్వహణా వ్యవస్థ అవగాహన సదస్సు

**కమలాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



కమలాపురంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విజయవాడ 10వ పటాలం ఎన్‌డీఆర్ఎఫ్‌లో పని చేస్తున్న టీం కమాండర్ శివకుమార్ ఆధ్వర్యంలో పలువురు సిబ్బంది పాల్గొని ఎన్‌డీఆర్ఎఫ్ వారి సేవల వివరాలను తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం మండలం ఎంఆర్ఓ, ఎంపీడీవో, వీఆర్వో, ఆశా వర్కర్లు, మీడియా సమక్షంలో కమలాపురం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజ లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మన చుట్టూ ఉండే వస్తువులు వాటర్ బాటిళ్లు, ఎండు టెంకాయలతో థర్మాకోల్, ఖాళీ ప్లాస్టిక్ వస్తువుల ద్వారా వరదలు సంభవించినప్పుడు వీటి ద్వారా రక్షణ పొందవచ్చని తెలిపారు. ఆపద సమయంలో ప్రథమ చికిత్స ఎలా చేయాలి, ఎలాంటి చికిత్సలు క్షతగాత్రులకు అందించవచ్చు అనే అంశాలపై డెమో ద్వారా శిక్షణ ఇచ్చారు. హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు సీపీఆర్ చేసే విదానంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేసే విధానం తప్పక నేర్చుకోవాలన్నారు. సీపీఆర్ చేసే విధానం ద్వారా గుండె జబ్బుల వారిని కాపాడవచ్చన్నారు. భూకంపాల నుంచి రక్షణ, వరదలు సంభవించినప్పుడు ప్రాథమికంగా ప్రాణాలు కాపాడుటకు చేయాల్సిన రక్షణ కొరకు పలు సూచనలను ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వారు వివరంగా ఉదాహరణతో తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ నారాయణరెడ్డి, ఎంపీడీవో చలపతి, ఫైర్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ టీం కమాండర్ శివకుమార్, లక్ష్మయ్య, జడేజా, రామకృష్ణ, సత్యరాజ్, సందీప్, జీవా పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈవో

**పెద్దమండ్యం ఏప్రిల్ 1 ప్రభాతవార్త**



పెద్దమండ్యం కలిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈవో మనోహర్ తెలి పారు. సెంటర్లను పరిశీలించి వారికి కావల్సి సదుపాయాలు బల్లలు, మంచినీరు, వెలుతురు, విద్యుత్ సౌకర్యం, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ కల్పించినట్లు తెలిపారు. ఛీఫ్ సూపరింటెండెంట్ చంద్రానాయక్, త్రినాధరావ్, హెచ్ఎంలు ఖదీరుల్లాఖాన్, భారతి, చంద్రశేఖర్ పరిశీలించి విద్యార్థులకు చక్కగా పరీక్షలు రాసే విధంగా సదుపాయాలు కల్పించినట్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## 3 నుంచి ఒంటిపూట బడి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఒంటి పూట బడుల శుభవార్త షెడ్యూల్ ఖరారైంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఏప్రిల్ 3 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతాయని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు ఉండనున్నాయి. అటు రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 18 వరకు పదో తరగతి పరీక్షలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ ఏడాది నుంచి 6 పేపర్ల విధానంలో పరీక్షలు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 6.70లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

## బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలి

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు బోధించే పాఠాలు ఏకాగ్రతతో శ్రద్ధగా విని బాగా చదువు కొని మంచి మార్కులతో పాస్ కావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు విద్యార్థులకు సూచించారు. హాండ్స్ 4 యూ ఆధ్వర్యంలో శనివారం కడప నగరంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్యాడ్లు, స్కేలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

కేవి.పల్లె ఏప్రిల్ 1 ప్రభాతవార్తః



మండలంలోని మూడు సెంటర్లలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తైయ్యాయని ఎంఈఓ రెడ్డిబాషా తెలిపారు. ఈనెల 3వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు మొత్తం 501 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని మండలంలోని కెవి.పల్లె గురుకుల పాఠశాల, మోడల్‌స్కూల్, గ్యారంపల్లె నందు పరీక్షలు పకడ్బందీగా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్తులు కోసం మౌళిక వసతులు పూర్తయ్యాయన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు రామమూర్తి, సురేంద్ర, రెడ్డెప్ప, డిపార్ట్‌మెంటల్ అధికారులు గోవర్ధన్, వెంకట రమణ, రమేష్ కలిసి మూడు సెంటర్లకు కేటాయించిన ఇన్విజిలేటర్‌లకు పరీక్షల పకడ్బందీ నిర్వహణపై అవగాహన కల్పించారు.

## 1వ తరగతి ఉచిత సీట్లకోసం దరఖాస్తులు ఆహ్వానం

కేవి.పల్లె, ఏప్రిల్ 1 ప్రభాతవార్తః

మండలంలో ఉచిత నిర్బంధ విద్యాహక్కుచట్టం కింద ప్రయివేటు పాఠశాలలో పేద పిల్లల ప్రవేశానికి నోటిఫికేషన్ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2023-24 విద్యాసంవత్సరంలో 1వ తరగతి లో 25శాతం సీట్లుకు ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తుతలు స్వీకరణ ఏప్రిల్ 10 న ముగియనున్నట్లు ఎంఈఓ రెడ్డి బాషా ఓ ప్రకటనలో తెలిపారు. అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులకు, వికలాంగులకు 5శాతం ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4శాతం, బీసీ మైనా రిటీ, ఓసీ లకు 6 శాతం సీట్లు కేటాయించబడ్డాయనీ, గ్రామ సచి వాలయంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ను సంప్రానచాలని ఎంఈఓ తెలిపారు.

## ఈద్గా స్థలం కోసం ఎంపీ నిధులు

పీలేరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్తః



కలికిరి మండలంలోని పాలెం కురవపల్లె సమీపంలో ఎంపీ మిథున్‌రెడ్డి సొంత నిధులను ఈద్గా స్థలం కోసం వెచ్చించి మండల నిధులతో బోరు బావి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లీం మైనారిటీ వేంపల్లె బావాజీ రాష్ట్ర కార్యదర్శి ఆఘా మోహిద్దీన్, ఆధ్వర్యంలో ముస్లీం మతపెద్దలు షఫీ, కరీముల్లా, కేజీఎన్, హజరత్, అలీ, వేంపల్లె ఫయాజ్ వేంపల్లె ఖాదర్‌వల్లి పాల్గొన్నారు. కలికిరిలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజీ ఏరియా మక్కా మసీదులో వలి ఉల్లాఖాన్ నూర్ మహమ్మద్ ఆధ్వర్యంలో రూ.4 లక్షలతో కాంట్రాక్టు పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. రంజాన్ శుభ సందర్భంగా అన్ని మసీదులలో పనులు కూడా శరవేగంగా జరుగుతున్నట్లు మైనారిటీ యువ నాయకులు వేంపల్లె బావాజీ ఓ ప్రకటనలో తెలిపారు.

## వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

పెద్దతిప్ప సముద్రం ఏప్రిల్ 1, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పిటీఎంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సచివాలయాల్లో వాలంటీర్లుగా పని చేసేందుకు ఇంటర్వ్యూలు ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి తెలిపారు. పెద్ద తిప్పసముద్రం మండలంలోని తుమ్మర కుంట, మడుమూరు, సంపతికోట, మద్దయ్యగారిపల్లి గ్రామాల్లో నాలుగు సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంతకు మునుపు దరఖాస్తులు చేసుకున్నవారికి ఈనెల 3 వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలని ఆయన కోరారు. సచివాలయాల్లో వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో గిరిధర్ రెడ్డి తెలిపారు.

## గురుకుల విద్యార్థినులకు పరీక్షా సామగ్రి పంపిణీ

బద్వేలు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని డా॥ అంబేద్కర్ గురుకులం నందు 10వ తరగతి చదువుతున్న దాదాపు 80 విద్యార్థినులకు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని ఎంబిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సహకారంతో పంపిణీ చేయడం జరిగిందని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గోపవరం మండల విద్యా శాఖాధికారి చెన్నయ్య మాట్లాడుతూ పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన రవి శంకర్‌ను అభినందించారు. జరగబోవు 10వ తరగతి పరీక్షలలో విద్యార్థినులు మంచి ప్రతిభను ప్రదర్శించి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినులను కోరారు. పరీక్షలు ఎలా ఎదుర్కోవాలో తగు సూచనలు ఇచ్చారు. పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవిశంకర్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి గురుకులంలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినులకు అవసరమయ్యే పరీక్షా సామగ్రిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు 10 పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ సునీత, సిఆర్‌పి రమణయ్య, ఉపాధ్యాయులు నీరజ, పద్మావతి పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయండి

పులివెందుల రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :



నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని పాత మార్కెట్‌లో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను శనివారం వారు పరిశీలించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వేంపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లె లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి బాలాజి సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రం ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో మానవత సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్లు రాటాల గోపి, రామాంజనేయరెడ్డి, ఎక్జిక్యూటివ్ మెంబరు ప్రతాప్‌రెడ్డి, అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, ఉపాధ్యక్షుడు ఓబుళరెడ్డి, ప్రతినిధులు శ్రీకళ, శ్రావణ్, గోపి, వీరాంజనేయులు, రంజిత్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని మాసాలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ దేవాలయ యాదవ సేవా సమితి అధ్య క్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది అందులో భాగంగానే శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ సమీపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తనకు శక్తి ఉన్నంత మేరకు అన్నదాన కార్యక్రమాల్ని కొనసాగిస్తానని తెలిపారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెల్లా రవిశంకర్ యాదవ్ బలపనూరు శ్రీనివాసులు పోరబోయిన శ్రీనివాస్ యాదవ్ నాగప్రసాద్ చింతల రాఘవేంద్ర యాదవ్ సీతంపల్లి రమణ మంది శివప్రసాద్ శంకర్ కొండూరు వెంకట సుబ్బయ్య ఒడిస్సా హరీష్ ఉయ్యాల మధుసూదన్ రెడ్డి ఆరేటి పల్లె హేమంత్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

## మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం ధ్యేయం

దువ్వూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని వర్గాల మహిళలందరినీ అభివృద్ధి చేసి వారిని లక్షాధికారులుగా చేయడమే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శనివారం దువ్వూరులోని కల్యాణమండపంలో వైఎస్ఆర్ ఆసరా 3వ విడత చెక్కు ను డ్వాక్రా మహిళలకు అందజేసి ఆయన మాట్లాడుతూ మహిళలను చంద్రబాబు మోసం చేశారని తెలిపారు. సీఎం జగన్ హామీ ఇచ్చిన మేరకు వైఎస్ఆర్ ఆసరాలో గతంలో ఉన్న రుణాన్ని 4 విడతలుగా రద్దు చేస్తామని అందులో భాగంగా 3వ విడత ఆసరా విడుదల చేశారన్నారు. మండలంలో 881 సంఘాలకు 8810 మంది మహిళలకు రూ.6.01కోట్లు నిధులు విడుదల చేశామన్నారు.జగన్ ఇచ్చిన హామీల మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 97శాతం నెరవేర్చిన ఘనత సీఎందే అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీటీసీ ఏరువ కృష్ణయ్య, సర్పంచి చెంద్రా యుడు, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ, షాదీఖానాకు స్థల పరిశీలన

దువ్వూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో జగనన్న కాలనీ సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాదీఖానాకు అవసరమైన స్థలాలను మైదుకూరు శాసనసభ్యుడు రఘురామిరెడ్డి శనివారం పరిశీలించారు. చింతకుంటలోని జగనన్న కాలనీ సమీపంలో రూ.2కోట్లతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ముస్లిం మైనార్టీలకు షాదీఖానా కోసం రూ.1.50కోట్లను ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అందుకు అవసరమైన స్థలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. స్థలాలను పరిశీలించి నివేదిక లను జిల్లా అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో చింతకుంట సర్పంచి వీరారెడ్డి, ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీమన్నారాయణ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సస్య రక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి

రామాపురం, ఏప్రిల్ 01ప్రభాతవార్త:



సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే మామిడిలో మంచి అధిక దిగుబడి లభిస్తుందని ఉద్యానవన శాఖ అధికారి టి. నాగమణి అన్నారు. మండలంలోని రాచపల్లి, హసనపురం, గ్రామాలలో శనివారం మామిడి ఆశించే నల్ల తామర పురుగు, పండు ఈగ నివారణపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి కాయపై చిన్న చిన్న మచ్చలు, నక్షత్ర కారపు మచ్చలు, గరుకుగా అవడం వలన, మసి లాగా ఏర్పడడం నల్ల తారమ పురుగు వల్ల జరుగుతుందన్నారు. పండు ఈగ నివారణకు ఆకర్ష ఎంఈ బెల్ బ్యుర్ 250 గ్రాములకి 10.మి.లీ. ప్రొపోనిల్ కలిపి దానిలో ఒక గ్రాము ఒక చెట్టు కొమ్మ మీద పెట్టినట్లైతే మగ, ఆడ పండు ఈగలు, ఈజెల్ల్యూర్‌కి ఆకర్షింపబడి చనిపోతాయని తెలిపారు. కార్యక్రమానికి రైతు భరోసా కేంద్ర సిబ్బంది అఫ్సర్ అలిఖాన్, వెంకటరమణ

## సర్పంచిని చిన్నచూపుపై ఎండీకి ఫిర్యాదు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ఇటీవల మంగంపేట సర్పంచ్‌ని ఏపీఎండీసీ మోడల్ స్కూల్లో జరిగిన స్కూల్‌డే సమావేశానికి సర్పంచిని పిలవకపోవడం పట్ల మంగంపేట గ్రామ పర్యవేక్షణ కమిటీ నాయకులు నారాయణ రెడ్డి, హరినాథ్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాసరెడ్డి సర్పంచ్ సుధాకర్‌లు ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కొందరు ఏపీఎండీసీ అధికారులు మరియు స్కూలు యాజమాన్యం కాలరాస్తూ దళిత సర్పంచ్ అయిన నన్ను సమావేశానికి పిలవకుండా చిన్నచూపు చూడడంతో పాటు అవమానించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీవో వెంకటరమణకు వినతిపత్రం అందించారు. సర్పంచ్, గ్రామ పంచాయతీలో ప్రథమ పౌరుడని గుర్తించకుండా చులకనగా చూడడం సబబు కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావీతం అయితే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## పూజాకు డాక్టరేట్ పట్టా

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలానికి చెందిన ఎం.సునీల్‌కుమార్ చెల్లెలు మంచికంటి పూజా ఎంబీబీఎస్ పూర్తి చేసుకొని డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో అభినందనీయమని మాత్రీ పేత్రికేయుడు సునీల్ తల్లిదండ్రులు, బంధు మిత్రులు నంద్యాల శాంతిరాం, వైద్యకళాశాలలో ఐదున్నర సంవత్సరం పూర్తి చేసుకొని కాలేజీ యాజమాన్యం పెద్దలు డా.మాధవీలత చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను పూజా అందుకోవడం హర్షించదగ్గ విషయమని ఆమె ప్రతిభను గుర్తించి కళాశాల యాజమాన్యం సన్మానించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, తమ కళాశాలలకు, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ కమిషన్ కలిసిన టీడీపీ నగర బృందం

### – టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఎస్సీ కమిషన్ కలిసిన టీడీపీ నగర బృందం టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ మాదుమూరు విక్టర్ ప్రసాద్‌ను స్టేట్ గెస్ట్ హౌస్‌లో కలిసి డా.అచ్చెన్న మృతి వెనక ఉన్న మిస్టరీని ప్రజా క్షేత్రం లో బహిరంగ పరచాలని ఎస్సీ కమిషన్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డా.అచ్చెన్న హత్య ఎవరు చేశారు ఎవరు చేయించారో వారి వెనక ఉన్నదెవరు వారికి సహకరించి ఎవరు? అని లోతుగా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కోరారు. ఎస్సీలు ప్రశ్నిస్తే ఆ రోజు డాక్టర్ సుధాకర్ దగ్గరుండి ఆ రోజు డాక్టర్ అచ్చెన్న వరకు ఎంతో మంది ఎస్సీలపైన దాడులు దౌర్జన్యాలు హత్యలు అరాచ కాలు భయభ్రాంతులు బ్లాక్ మెయిల్ కుల అహంకారాలు కుల దూషణలు ఇలలా చెబుతూ పోతుంటే ఎన్నో దాడులు చేస్తున్నారు. కనుక మీరు దయుంచి ఇప్పటి నుంచైనా ఎస్సీలపైన అగ్రకులాల వారు దాడులు చేయకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఎస్సీ కమిషన్ విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అవసరమైతే నేను సీబీఐతో విచారణ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి.హరిప్రసాద్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెండ్ల దస్తగిరి, తెలుగు యువత అధ్యక్షుడు మేకల వెంకటేష్ యాదవ్ డివిజన్ ఇన్‌ఛార్జిలు జయశేఖర్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఐటీడీపీ నగర అధ్యక్షుడు డా.వరకుమార్, ప్రధాన కార్యదర్శి మేకల దేవా కార్యదర్శులు అజంతుల్లా, రియాజ్, మైనార్టీ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగమల్లిరెడ్డి

తంబళ్లపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండ్లపల్లి పంచాయతీ వేమారెడ్డి పల్లెకు చెందిన బత్తిని నాగమల్లిరెడ్డి ఎంపికయ్యారు. ఆయన 30 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ఇన్‌ఛార్జి ఏపీపీగా ఐదుసార్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండు మార్లు, ప్రభుత్వ న్యాయవాదిగా 9 ఏళ్ల పని చేశారు. శనివారం న్యాయవాదులు నాగమల్లిరెడ్డిని అధ్యక్షుడిగా వైస్ ప్రెసిడెంట్‌గా పీవీ రమణ, జాయింట్ సెక్రటరీగా శంకర్ నాయక్ ఎంపికావడంతో న్యాయవాదులు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## బాబు మోసగించాడు, జగనన్న ఆదుకున్నాడు: రాచమల్లు

రాజుపాళెం,ఏప్రిల్ 1, ప్రభాతవార్త.



తెలుగు మహిళామనులను నాడు చంద్రబాబు మోసగించితే నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఆదుకున్నాడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని టిటిడి కళ్యాణమంటపంలో శనివారం వైయస్ఆర్ ఆసరా 3వవిడత సంబరాలు వెలుగు ఏపియం జయరాజు, కార్యాలయ అధికారులు,మహిళా సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంనకు ముఖ్యఅతిధిగా మాజరైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామిలో భాగంగా వారి డ్వాక్రా మహిళా సంఘాల ఋణమాఫి చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి మండలంలోని 504 సంఘాలలోని 5040 మంది మహిళా సభ్యలకు నేడు మూడవ విడతలో 2కోట్ల 69లక్షల57వేల938 రూపాయలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అవగాహనే లేని మాలోకం నారాలోకేష్ జగనన్న ఏమి చేశాడని ప్రశ్నించటం చూస్తుంటే ఏమి చేయలేదో చెప్పాలని రాచమల్లు సవాల్ చేశాడు. అన్ని వర్గాల వారికి ఇచ్చి మాటకు కట్టుబడి న్యాయం చేసిన సియం ఎవరంటే అది మన జగనన్నే అన్నారు.జగన్న పాలనలో మీకు మేలు జరిగిందని నమ్మితే,అబివృద్ది చెందామని అనిపేస్తేనే రాబోవు ఎన్నికలలలో మాకు ఓటు వేయండని మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పోరేషన్ చేర్మేన్ జింకావిజయలక్ష్మి,జడ్పిటిసి సభ్య రాలు అంజనీకుమారి, యంపిపి సలోమి, మండల ఉపాధ్యక్షులు వెలవలి నారా యణ రెడ్డి వైసిపి నాయకులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాగమ్మ, కార్యదర్శి రాజేశ్వరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అమోఘం : ఎమ్మెల్యే

### జ్యోతిరావుపూలే విగ్రహం కొరకు స్థల పరిశీలన

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు అమోహంగా ఉన్నాయని మరలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపడతారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక చిట్వేలి రోడ్డులోని ప్రధాన రహదారి పక్కనే జ్యోతిరావుపూలే విగ్రహ నిర్మాణం కొరకు స్థల పరిశీల నను రైల్వేకోడూరు శాసనసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మా ణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గం లోని నిరుపేదల ప్రజల కోసం అందరికి అందుబాటులో ఉండే విధంగా దాదాపు 5కోట్లతో నిర్మితమవుతున్న ఆసుపత్రి నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణంలోనే మరోపక్క గదిలో శవపరీక్ష గది నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నదని రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పేద బడుగు,బల హీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, తెలుగుదేశంపార్టీ ఒక్క ఎమ్మెల్సీ గెలవడంతో తమకేదో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయల అభివృద్ధిని సాధించామని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఎన్నో పథకాలను అందజేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. ఉపసర్పంచ్ తోట శివసాయి నియమించిన ఆర్‌టిసి బస్టాండ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిర్మాణం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఇఒపిఆర్‌డి నాగార్జున, సర్పంచ్‌లు నాయిని హరిక్రష్ణా రెడ్డి, కవితా చెంగల్‌రెడ్డి, గోపి, చంద్రశేఖర్, సుబ్రమణ్యంరాజు, బిసి మానట రింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ, బిసి నాయకులు ఇనమాల మహేష్, రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్‌రాజు గునిశెట్టి రమేష్‌తో పాటు రమణారెడ్డి, రాజారెడ్డి, శెట్టిగుంట ఎంపిటిసి షఫీ, బుడిగి శివయ్య, రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదవాడి రాజ్యం రావాలి

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



రాష్ట్రంలో పేదవాడి రాజ్యం రావాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలం కస్తూరి రాజు గారిపల్లె పంచాయతీలో పలు గ్రామాల్లో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దోపిడీ రాజ్యాంగ మారిందని ప్రజలు పేదవాడి రాజ్యం కోసం తెదేపాను గెలిపించాలని రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు. పేదవాడి ఆకలి గుర్తించి రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని, ఆడపడుచులకు సమాన హక్కు కల్పించిన ఘనత తెదేపాదే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పది రూపాయలు ఇచ్చి రూ.50 దోచుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో క్లస్టర్ తెదేపా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జయరాం, అజంతుల్లా, పాపయ్య, సుధీర్, దేవనదారెడ్డి, సిద్దక వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మైదుకూరు ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో రూ1.24 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి భూమిపూజ చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ మునిసిపాలిటీలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరడంతో ఆయన రూ 67.57 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. మున్సిపాలిటీలో పలుచోట్ల సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ 6.74కోట్లు కేటాయించగా ఇందరమ్మా కాలనీలో రూ 1.24 కోట్లు ఖర్చు పెట్టి 12 రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరము మైదుకూరులోని తెలుగు గంగ కాలనీలో 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలొ మునిసిపల్ ఛైర్మెన్ మాచునూరు చంద్ర. మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలె సుధాకర్ రెడ్డి, నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఇదేమి కర్మ కార్యక్రమం

రామాపురం, ఏప్రిల్ 01ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని రామాపురం మండల సరస్వతి పల్లి గ్రామంలోని హరిజనవాడ, ఉడుంవారిపల్లి, సరస్వతి పల్లి, గ్రామాల్లో ఆదివారం ఉదయం 6గంటలకు మన రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు గడికోట భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## రేపటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా 3వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి చక్రేనాయక్ తెలిపారు. మండలంలో 3 పరీక్ష కేంద్రాల్లో 460 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని ఆయన తెలి పారు. ఏపీ మోడల్ స్కూల్లో 160 మంది విద్యార్థులు, జడ్పీ బాలుర హైస్కూ ల్లో 150 మంది, జడ్పీ బాలికల హైస్కూల్లో 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని ఆయన తెలిపారు. ముగ్గురు చీఫ్ డిపార్ట్‌మెంట్స్, ముగ్గురు డిపార్ట్‌మెంటల్, ముగ్గురు సిట్టింగ్ స్క్వాడ్ 200 మించారని విద్యార్థులు అర గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. మూడు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

## రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి

జమ్మలమడుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఏపీ రాష్ట్ర ఏకైక రాజధాని అనే నినాదంతో అమరావతిలో ఆ ప్రాంత రైతులు చేస్తున్న దీక్షకు సంఘీభావం ప్రకటించి చేస్తున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డిపై బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై బీజేపీ నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ జమ్మలమడుగు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్‌సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అమరావతి రైతు లు చేస్తున్న 1200 రోజుల దీక్షకు హాజరై వస్తున్నప్పుడు పోలీ సుల సమక్షంలో దాడి జరగడం అప్రజాస్వామికమన్నారు. దాడి చేసిన వారిని తక్షణం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందరం పుష్పరాజు, నాగస్వరం యువరాజు, చెవిటి బాలస్వామి, మెరుగు సుబ్రమణ్యం, అరవింద్, బన్నీ, రాజేష్, చింటూ, జగన్ పాల్గొన్నారు.

## జామియా మసీదులో ఇఫ్తార్ విందు

### – ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సుదీర్‌రెడ్డి

జమ్మలమడుగు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో రంజాన్ మాసం ప్రారంభమైనప్పటి నుంచి ఉపవాస దీక్ష పాటిస్తున్న ముస్లిం సోదరులందరికీ జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ సాదిక్ బాషా ఖాద్రి ఆధ్వర్యంలో మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు రోజూ ఇఫ్తార్ విందు అందజేస్తున్నారు. ఈ మేరకు శనివారం జాంబియా మసీదులో ఉపవాస దీక్షలో పాటిస్తున్న ముస్లిం సోదరులకు చిన్నారులకు, పెద్దలకు ఇఫ్తార్ విందు అందజేశారు. విందులో ఎమ్మెల్యే డా. మూలె సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కాశ్మీరు శాలువా, పూలదండలతో సత్కరించారు. అనంతరం పీఠాధి పతి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా సుభిక్షంగా ఉండాలనేదే తమ లక్ష్యమని వైఎస్ ఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. జమ్మలమడుగు పట్టణం మండల పరిధిలోని ముస్లిం సోద రులు ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వైసీపీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు

పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 1ప్రభాతవార్త:

వైఎస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలలో భాగంగా శనివారం కలసపాడు మండలం మహిళా లబ్దిదారులతో కలసపాడులోని వెలుగు ఆఫీస్‌లో ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి అధ్యక్ష తన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీ రాజ్ అడ్వైజర్ నాగార్జునరెడ్డి, మహిళలు, మండల ఇన్‌ఛార్జ్‌లు, మండల కన్వీనర్లు, మండల నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ఆకలితో ఉన్న వారికి సకాలంలో కడుపు నిండా బోజనం పెట్టడం వలన వారి ఆకలి తీర్చినవారవుతామని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణ అన్నారు. శనివారం 8వ వార్డు వాలంటీరు రాజుపాళెం సిద్దిక్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే అనాధ వృద్ధులకు, షాలోమ్ అనాధాశ్రమంలో ఉండే తల్లి, తండ్రి లేని అనాధ పిల్లలకు భోజనం, తినుబండారాలు, పండ్లు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయికృష్ణ చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం వైస్ ఛైర్మెన్ సాయికృష్ణ మాట్లాడుతూ అనేక కారణాలతో ఆసరా కోల్పోయి అనాధలుగా ఉన్నవృద్ధులకు, అనాధ పిల్లలకు సహృ దయంతో ముందుకొచ్చి వాలంటీరు సిద్దిక్ జన్మ దినోత్సవం పురస్క రించుకొని వారికి అవసరమైన భోజనం, పండ్లు వితరణ చేయడం సంతోషకరం అని, మరి కొందరు ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేసి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాలేపాటి కిరణ్, భూపాలం రాఘవ, మెంటా వంశీ, మల్లేవేముల మనోజ్‌తో పాటు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ పాల్గొన్నారు.

# వంక పొరంబోకులో ఆగని గ్రావెల్ రవాణా

## - ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులు

సిద్దవటం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ గ్రావెల్ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అనే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నిబంధనలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అదికారుల తీరుపై ఉన్నతాధికారులు చట్ట రిత్యా చర్యలు తీసుకోకుండా ఉండడం వలన వరుస అక్రమ గ్రావెల్ రవాణాకు అడ్డుకట్ట పడేటట్లు లేదు. వంక పొరంబోకు భూమిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతున్న తీరును రెవెన్యూ అదికారులు తెలియజేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి చట్ట రీత్యా చర్యలు తీసుకోకుండా ఉండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు పదే పదే వంక పొరంబోకు భూమిలో గ్రావెల్ రవాణా జరుగుతున్న తీరును అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. విషయంలోకి వస్తే మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ సర్వే నెంబరు 592/1లో వంక పొరంబోకు భూమిగా రెవెన్యూ రికార్డులలో నమోదై ఉన్నది. ఫిబ్రవరి 8 మార్చి 15 ఏప్రిల్ 1వ తేదీన వరుసగా వంక పొరంబోకు భూమిలో అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతున్న తీరుపై రెవెన్యూ సిబ్బందికి తెలియజేసినా ప్రభుత్వ నిబంధనలు తమకేమీ పట్టనట్లు వ్యవమరిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా ఉండడమే వరుసగా వంక పొరంబోకు భూమిలో అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతున్న తీరే ఇందుకు నిదర్శనం. వంక పొరంబోకు భూమిలో గ్రావెల్ రవాణా జరగాలంటే ఇరిగేషన్ శాఖ వారి అనుమతులు తప్పనిసరి అన్న నిబంధన ఉన్న అటువంటి ప్రభుత్వ నిబంధనలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న వారి పట్ల ఉదాసీనత కనపడుతున్న తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.



## నక్కలపల్లె శ్రీ సీతారాముల కళ్యాణానికి హాజరైన పంతగాని



కళ్యాణానికి హాజరైన పంతగాని

చిట్వేలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లె గ్రామంలో శనివారం ఉదయం జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి తెలుగుదేశం రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ ప్రజలు, నాయకులు ఆయనకు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. పంతగాని మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆప్యాయత అనురాగాలు కలిసికట్టుగా విశేష కార్యక్రమాలు నిర్వహించడం, ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు. మధ్యాహ్నం అన్నదానం, స్వామివారి ఊరేగింపును గ్రామ ప్రజలు, పెద్దలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు, రామాంజనేయులు, బొక్కసం సునీల్, సూర్యప్రకాష్, స్థానిక సర్పంచ్, మద్దిన చంద్రమోహన్, బుంగటావుల ప్రభాకర్‌నాయుడు, మద్దిన దశరథ, కాకర్ల నాగార్జున, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



స్వామివారిని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్మెన్, గ్రామస్తులు.

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె వద్ద వెలసిన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్ బోర్డు చైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పగలు ధ్వజారోహన కార్యక్రమాన్ని వేద పండితులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా వాకమళ్ళ శివరామ రెడ్డి, సతీమణి వెంకట సుబ్బమ్మ, మల్లు నారాయణరెడ్డి, సతీమణి వసుంధరమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మున్సిపల్ చైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, పంగా చెన్నకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, జయరామి రెడ్డితో పాటు పలువురు గ్రామ ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ట్రస్ట్ బోర్డు చైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, కమిటీ సభ్యులు మల్లు వసుంధరమ్మ, తుమ్మిశెట్టి వెంకట రమణ, పెదుళ్ళపల్లె సుశీలమ్మ, నాగదాసరి కృష్ణ కుమారితో పాటు పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### - ఎంఈవో రామకృష్ణుడు

రామాపురం, ఏప్రిల్ 01ప్రభాతవార్త:



ఈనెల 3 నుంచి 18వ తేదీ వరకు జరగ నున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖాధికారి రామకృష్ణుడు తెలిపారు. స్థానిక ఎంఆర్‌సిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాపురం మండల పరిధిలో 6 జిల్లాల పరి షత్ హైస్కూళ్లు, 5 ప్రైవేటు పాఠశాలలు, ఆదర్శపాఠశాల, ఎపి గురుకుల పాఠశాల, కస్తూరిభా బాలికల పాఠశాలలకు సంబంధించి విద్యార్థులు సుమారు 390 మంది 10వ తరగతి పరీక్షలు రాస్తున్నార న్నారు. అలాగే కస్తూరిభా విద్యార్థులుగాను 7 మంది ఇన్విజిలేటర్లు 6 రూముల లో విద్యార్థలు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు అంటే 2.45 గంటల పాటు పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు. ఈ పరీక్షలు 6 రోజులు పాటు విద్యార్థులకు పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్లతో విద్యార్థులు 9 వంటలకు పరీక్ష హాల్లో ఉండాలన్నారు.

## పది పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గాలివీడు, ఏప్రిల్ 01ప్రభాతవార్త:

సోమవారం నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నిర్వహణకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని మండల విద్యాధికారి చక్రినాయక్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని మొత్తం 550 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మండల కేంద్రంలో బాలురు ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల కస్తూరిభా పాఠశాలల నందు రీక్ష కేంద్రాలుగా నిర్ణయించామని తెలిపారు. బాలురు ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు బాలికలు ఉన్నత పాఠశాలలో 230 మంది కస్తూరిభా పాఠశాలలో 150 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

## వైకాపా కార్యకర్తలు దాడులు చేస్తే సిఎందే బాధ్యత

### రాజధాని ఉద్యమంపై ఓర్వలేకనే సత్యకుమార్‌పై దాడి

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్‌లు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బిజెపి నేతలపై వైకాపా శ్రేణులు పట్టపగలు జాతీయ రహదారిపై దాడులు చేస్తుంటే ఆ పార్టీ అధ్యక్షునిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే బాధ్యత అని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్, జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుడు షబ్బీర్‌అహ్మద్‌లతో కలిసి మాట్లాడుతూ బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అమరావతి రైతులకు మద్ధతు తెలిపి విజయవాడకు వస్తుండగా మార్గమధ్యంలో మందడం దగ్గర ఆయన కాన్వాయ్‌పై దాడులు చేయడం అమానుషమన్నారు. ఒకపార్టీ జాతీయ కార్యదర్శి పైనే దాడులు జరుగుతుంటే సిఎం ప్రేక్షకపాత్ర పోషించడం దారుణమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధానిని నిర్ణయించిందని, ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ పట్టించుకోకపోతే ఉద్యమాలు జరగవా అని ప్రశ్నించారు. 1200 రోజుల పాటు ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో బిజెపి మద్దతు ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. రాజధాని రైతులకు మద్ధతు తెలపడం వల్లే ఓర్వలేక సత్యకుమార్‌పై దాడి చేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజా సమయంలో ఉద్యమాలను అణగదొక్కాలనుకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి రావడం తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేసినప్పుడు ఎవరు అడ్డు తగలని విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. సత్యకుమార్‌తో పాటు రైల్వేకోడూరుకు చెందిన బద్వేల్ అసెంబ్లి అభ్యర్థిగా పోటీ చేసిన పనతల సురేష్‌పై దాడి శోచనీయమన్నారు. తమ పార్టీ నేతలు దెబ్బతింటే మరలా కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. పోలీసులు ఇలాంటి కేసులు నమోదు చేయడం మానుకోవాలని హితవు పలికారు. అనంతరం రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను కలిసి బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## నిరుద్యోగ యువతను నిలువునా ముంచిన వైసిపి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సహకారం లేక యువత భవిష్యత్తు అంధకారంలో ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత పెడదోవ పడుతున్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలనని విమర్శించారు. జగన్ పాలనలో గంజాయి అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని అధికారులే గణాంకాల ద్వారా తెలియజేశారని తెలిపారు. ప్రస్తుతం గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు కనీసం వీధిలైట్లు డ్రైనేజీ మంచినీటి సౌకర్యంవంటి కనీస అవసరాలను కూడా తీర్చలేని స్థితిలో పంచాయతీ సర్పంచులు కలరని వారి అధికారాలను ఈ ప్రభుత్వం కాలరాసిందని ఎద్దేవ చేశారు. అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే ఒక టిడిపి ప్రభుత్వ హయాంలోనని మాత్రమేనని తెలిపారు. గాలివీడు మండలంలో పరిశ్రమ స్థాపనకు ఎక్కువ అనుకూలత కలిగిన ప్రదేశం ఉన్నదని గత టిడిపి ప్రభుత్వ హయాంలోని వెలిగల్లు తూముకుంటలో సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేశామని తెలిపారు కానీ ప్రస్తుత పాలకులు స్థానికులకు సోలార్ లో ఉద్యోగాలు ఇప్పించకుండా ఇక్కడున్న నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. వెలిగల్లు బ్యాక్ వాటర్ వల్ల గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని కానీ గ్రామ రైతులు అందరూ గత మూడు సంవత్సరాలుగా రహదారిని నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు పట్టించుకోలేదని తెలిపారు. తా ము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే తీరుస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కెడెం లక్ష్మయ్య, మాజీ వర్క్స్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి మాజీ ఎంపీటీసీ శేషారెడ్డి టిడిపి నాయకులు జక్రియ భాష, నూరుల్లా భాష , మహబూబ్ బాషా గోపాల్ నాయక్ ,కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్కూలు పిల్లలకు మంచి నడవడిక నేర్పుతుంది

### - కడప నగర మేయర్ సురేష్‌బాబు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:




పిల్లలకు స్కూలు మంచి నడవడిక నేర్పుతుందని, వారి భవిష్యత్తు కోసం పునాది వంటిదని, కడప నగర మేయర్ సురేష్‌బాబు అన్నారు. శనివారం కడప నగరంలోని న్యూ మోడల్ స్కూల్‌లో 16వ వార్షికోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్కూల్ డే అనేది పిల్లల ప్రతిభను పెంచుతుందని వారు చదివే తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు రావాలని పిల్లల్లో పోటీ పటిమతో చదువును అభ్యసించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను స్కూల్లో చేర్పించి తమ బాధ్యత అయిపోయిందని ఉండడం సరికాదన్నారు. పిల్లలను అన్ని విధాలుగా జాగ్రత్తలు పాటించి ఇంటి దగ్గర వారి విధి విధానాలు వారి నడవడిక మీద దృష్టి సారించాలన్నారు. పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాదని, ఆటలు, పాటలు అన్ని రంగాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంఈవో నారాయణలు పాల్గొని ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్కూల్లో వార్షికోత్సవ వేడుకల్లో కరస్పాండెంట్ షర్మిల, వారి కుమారుడు ధీరజ్, ఉపాధ్యాయులు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లూరమ్మ ఆలయంలో చోరీ





చిన్నమండెం, ఏప్రిల్ 1ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ మాండవ్యానది ఒడ్డున వెలసిన ముల్లూరమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఈ విషయం స్థానికులు తెలపడంతో వెంటనే అక్కడికి చేరుకున్న ఈవో కొండారెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకున్న సంబేపల్లి ఇన్‌ఛార్జ్ ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ చోరీ జరిగిన విధానాన్ని ఆయంలో పరిశీలించారు. దొంగలు ఆలయం వెలుపల ఉన్న త్రిశూలాన్ని తీసుకుని ఆలయ తాళాలు పగల గొట్టిలోనికి ప్రవేశం బీరువాలోని అమ్మవారి పండుగ వస్త్రాలు, పది చీరలు, అమ్మవారి తాళిబొట్టు, కళ్యాణ మాంగళ్యం , రెండు కన్యదార బొట్టు, రెండు ముక్కుపుడకలుతో పాటు హుండి చోరీ చేసి పక్కనే ఉన్న మాండవ్య నదిలో హుండి పడేసి వెళ్లినట్లు గుర్తించారు. ఇలాగే సరిగ్గా రెండు నెలల క్రితమే ఒకసారి హుండి చోరి జరిగింది. ఇలా వరుస చోరీలు జరగడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. తిరుపతి దేవస్థానం వారు వచ్చి ఆలయాన్ని పరిశీలించి పనులు ప్రారంభిస్తారని ఈవో కొండారెడ్డి తెలిపారు.

## కంపలు, నీళ్లు ఉన్నాయని రైతులతో చెలగాటమాడుతున్న సర్వేయర్

రైల్వేకోడూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని మాధవరంపోడు గ్రామానికి చెందిన ఇరువర్గాల రైతులు సర్వేనంబరు 55/5 ఉప్పరపల్లె గ్రామ పొలంలో మాధవరంపోడుకు చెందిన ఇరువర్గాల రైతులు నెల క్రితం తమ పొలాన్ని సర్వే చేసేందుకు చలానా కట్టి సర్వేయర్ వద్దకు వెళ్లి రైతులు ఎట్టకేలకు సర్వే చేయడానికి 55/5 పొలం వద్దకు వెళ్లగా సర్వేయర్ రైతులను నిర్లక్ష్యం చేస్తూ ఏదోక రూపంలో తప్పించుకోవాలనే ఉద్దేశ్యంతో సర్వే చేసేందుకు నిరాకరించి ఇరువర్గాలు సమ్మతంగా ఉన్న సందర్భంలో సర్వేయర్ పూర్తిస్థాయిలో నీరు ఉన్నాయని, కంపలు ఉన్నాయని తప్పుడు సలహాలు చెప్పి మరోసారి కట్టండి అప్పుడు వస్తామని చెప్పాపెట్టకుండా రైతులందరని ఆ పొలంలోనే వదిలేసి వెళ్లిపోవడం అత్యంత నిర్లక్ష్యవైఖరిని కోడూరు సర్వేయర్ నిర్వహిస్తున్నారని మాధవరంపోడు గ్రామానికి చెందిన ఇరువర్గాల రైతులు విలేకరుల వద్ద వాపోయారు. ఆయన పూర్తిస్థాయిలో నగదు తీసుకోనిదే ఏమి చేయి పెట్టరని మండలంలో ఎంతోమంది రైతులను అడిగితే సర్వేయర్‌పై తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు. పూర్తిస్థాయిలో నెలలు గడుస్తున్నా సర్వే చేయమని చలానా కట్టి నిత్యం తహశిల్దారు కార్యాలయం వద్దకు తిరిగి తిరిగి కాళ్లు అరుగుతున్నాయని, ఆఫీసుకు రాకుండా బయట ఉంటే క్యాంపులో ఉంటామని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ సర్వేయర్‌ను మార్చి కొత్త సర్వేయర్‌ను వేయాలని మాధవరంపోడు గ్రామానికి చెందిన రైతులు కోరుకుంటున్నారు.

## కన్నులవిందుగా శ్రీ సీతారాముల కళ్యాణం

చిట్వేలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



కన్నులవిందుగా శ్రీ సీతారాములవారి కళ్యాణం

శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం చిట్వేలి మండల పరిధిలోని గట్టుమీదపల్లె నందు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన శ్రీరాములస్వామి దేవాలయానికి మన్నూరు పెద్ద సుబ్బరాయుడు, కీ.శే. నాగమ్మ కుమారులు సుబ్రమణ్యం వారి ధర్మపత్ని ఉషా, పెద్దచెంగయ్య వారి ధర్మపత్ని పవిత్ర దంపతులు ఆలయానికి మూల విగ్రహాలను బహుకరించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి అనంతరం కళ్యాణాన్ని కమణీయ రమణీయంగా పెద్దఎత్తున నిర్వహించారు. మధ్యాహ్నం విగ్రహదాత కుటుంబీకులు పెద్దఎత్తున షడ్రుచులచే భక్తులందరికి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. సదరు గ్రామ ప్రజలేకాక మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి హాజరైన ప్రజలు కళ్యాణాన్ని కన్నులవిందుగా వీక్షించారు. అర్చకులు సుబ్బుశర్మ, శేఖర్‌శర్మలు కళ్యాణంలోని ప్రతిఘట్టం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. సువ్వారపు నాగేశ్వరయ్య, సువ్వారపు సుబ్రమణ్యం, నాగిశెట్టి వెంకట సుబ్బయ్య అద్దంకి, చిన్నబాలయ్య మన్నూరు, సుబ్రమణ్యం ఆలయ నిర్మాణంలోను కార్యక్రమాల్లో పెద్దలుగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి, తిమ్మాయపాళెం సర్పంచ్ తుపాకుల బాలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీరామ భద్రునికి అభిషేక మహోత్సవం

రామాపురం, ఏప్రిల్ 01ప్రభాతవార్త:



మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామం కస్పాలోని రామాలయంలో శనివారం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల దవతామూర్తులకు అభిషేకాలు మహోత్సవం నిర్వహించినట్లు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ అయోధ్యాపురం నాగభూషణరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు చేవారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు పానకం, వడపప్పును ఆలయం వద్దకు వచ్చిన భక్తులందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, దంపతులు సుకుమార్‌రెడ్డి, ధ్వారకనాథరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, వెంకటరమణ, రెడ్డెయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ

### ప్రతి ఒక్కరూ సమాజసేవకు పాటుపడాలి: ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీనివాసులు

సంబేపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మడితాటి శ్రీనివాసులు రెడ్డి(కోడి శ్రీను) పుట్టినరోజు సందర్భంగా కుడుముల రామలింగారెడ్డి ఆర్థిక సౌజన్యంతో సంబేపల్లి మండలం జడ్పీ హై స్కూల్ లో చదువు కుంటున్న విద్యార్థిని విద్యార్థులకు స్టీలు గ్లాసులు, స్వీట్స్ అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను ప్రజలకు ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మడితాటి శ్రీనివాసులు రెడ్డికి మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినంద నీయం అని అన్నారు. ఈరోజు కుడుముల రామలింగారెడ్డి హైస్కూల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు స్టీలు గ్లాసులు, స్వీట్స్ పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, నాని,నారేంద్ర ఆచారి, రెడ్డయ్య, సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, శివ, అహమ్మద్, అలీ, శివారెడ్డి, మనోహర్ రెడ్డి,నందని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాముని సన్నిధిలో రాజంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్

ఒంటిమిట్ట, ఏప్రిల్1, ప్రభాతవార్త:



కోదండరామలయంలో బిజెపి నాయకులు

స్థానిక కోదండరామాలయాన్ని రాజంపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్‌లు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రదాన కార్యదర్శి సురేష్‌రాజు, సుబ్బరాజు,కృష్ణారెడ్డి, పాపయ్య, మండల బిజేపీ ఆద్యక్షుడు బాలరాజు శివరాజు తదితరులు పాల్గోన్నారు.

## హార్సిలీహిల్స్‌లో కబ్స్ స్కౌట్ విద్యార్థుల అడ్వెంజర్ ఫెస్ట్

### - చిన్నారులలో ధైర్యసాహసాలు పెంపొందించడమే లక్ష్యం

### - ఉప విద్యాశాఖాధికారి కృష్ణప్ప వెల్లడి



బి.కొత్తకోట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

చిన్నారులలో ధైర్య సాహసాలు పెంపొందించడమే లక్ష్యంగా స్కౌట్ కబ్ మాస్టర్లు, ప్రాథమిక పాఠశాలలో పని చేసే స్కౌట్ మాస్టర్లు పని చేయాలని మదనపల్లి ఉప విద్యాశాఖాధికారి కృష్ణప్ప కోరారు. హార్సిలీ హిల్స్‌లోని ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో శనివారం స్కౌట్ కబ్స్ విద్యార్థులకు నిర్వహించిన అడ్వెంచర్ ఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహస కృత్యాలతో పాటు అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, తుపానులు వంటి విపత్కర పరిస్థితుల నుంచి ఎలా బయట పడాలి, తెలియని ప్రదేశంలో మనుగడ ఎలా సాధించాలి వంటి విషయాలను ఈ శిక్షణలో విద్యార్థులకు నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా ఉండేలా నేర్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్కౌట్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరుతాయన్నారు. అనంతరం గోల్డెన్ యూరో అవార్డు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్కౌట్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు, తాడు సహాయంతో చెట్లను ఎక్కడం దిగడం వంటి సాహస కృత్యాలను పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాడు నరసింహారెడ్డి, మదనపల్లె ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ ట్రైనింగ్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కబ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ వైద్యులకు తప్పనిసరి రెసిడెన్షియల్ ప్రోగ్రామ్



పీజీ విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్వీమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్

పీలేరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్తః

పీజీ చేస్తున్న వైద్యులు తమ కోర్సు ముగిసేలోపు మూడు నెలల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ విధిగా పూర్తి చేసేలా నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాలు రూపొందించిందని తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎ. చంద్రశేఖర్ పేర్కొన్నారు. రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో గత 15 రోజులుగా విధులు నిర్వహిస్తున్న తమ కళాశాల పీజీ విద్యార్థుల పనితీరును శనివారం ఆయన ఆకస్మికంగా తనికీచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్య స్థితిగతులు, ఆసుపత్రుల నిర్వహణ, మందుల పంపిణీ వంటి వాటిపై పీజీ విద్యార్థులకు వాస్తవిక అవగాహన ఏర్పరచడానికి నేషనల్‌మెడికల్ కమిషన్ మూడు నెలల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌ను రూపొందించిందన్నారు. అలా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పీలేరు, శ్రీకాళహస్తి, మదనపల్లె, పలమనేరు, పుత్తూరు, చిత్తూరులలోని ఏరియా ఆసుపత్రులలో సేవలందించడమే తమ కళాశాలలోని పీజీ విద్యార్తులకు పంపుతున్నామన్నారు. పీలేరు ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుతం 10 మంది వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ కారణంగా పీజీ విద్యార్థులకు అనుభవం కలగడమే కాకుండా ప్రస్తుతం ఆయా ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. అనంతరం విద్యార్థుల పనితీరు గురించి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మెడికల కళాశాల డీఆర్‌పీ డాక్టర్ సునీత, పీఆర్వో వీరకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి రౌడీల్లా వైకాపా కార్యకర్తలు..

### - బీజేపీ నేతలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - బీజేపీ నేత ఎంపీ సీఎం రమేష్



కడప కార్పొరేషన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

అమరావతి రాజధాని రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులపై వైకాపా కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య విధానం కాదని బీజేపీ నేత, ఎంపీ సీఎం రమేష్ నాయుడు అన్నారు. ఎంపీ నందిగామ సురేష్ ఆయన అనుచరులు పోలీసుల సాయంతోనే ఉద్దేశపూర్వకంగానే బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వాహనంపై దాడి చేశారని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందించారు. శనివారం కడప కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు నిరసన ప్రదర్శించారు. విలేకరులతో ఎంపీ సీఎం రమష్ మాట్లాడుతూ రాజధాని కోసం గత 1200 రోజులుగా అమరావతి రైతులు మొక్కవోని దీక్ష చేపడుతున్నారు. వీరికి మద్దతు తెలిపిన బీజేపీ నాయకులపై వీధి రైడీల్లా వైకాపా కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. పోలీసుల సహకారంతో ఉద్దేశపూర్వకంగా కుట్రపూరితంగా దాడి చేశారని ఆరోపించారు. కారుపై రాళ్ల దాడి జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదన్నారు. బీజేపీ నేతలపై దాడిని ఖండించాల్సిన ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దాడి విషయం కేంద్ర పార్టీకి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏపీలో వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామని ప్రకటించారు. జగన్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అమరావతి రాజధానిని నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ఏపీ రాజధాని అమరావతి అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో స్పష్టం చేసిందని సీఎం రమేష్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలకృష్ణ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలు లక్ష్మీనారాయణరెడ్డి, భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు ఇన్‌ఛార్జి శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు హరినారాయణ, శాలివాహన, లక్ష్మణ్‌రావు, బొమ్మన విజయ్, వెంకటేశ్వర్లు, శ్రీరంగ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, కల్యాణ్, టైలర్ శ్రీనివాసులు, హరిప్రసాద్, శారదమ్మ, పద్మావతి భాయ్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.